క్లుప్తంగా

గుండారంలో బాలసభ



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం గుండారం ఉన్నత పాఠశాలలో శనివారం బాలసభ నిర్వహించారు. ఈసందర్భంగా హెచ్ఎం అహల్య మాట్లాడుతూ.. పిల్లల్లో సృజనాత్మకత శక్తులను వెలికి తీయడానికి, నాయకత్వ పటిమను పెంచడానికి, భాష సాహిత్యం కళల మీద పట్టు సాధించడానికి బాలసభ ప్రయోజనాత్మకంగా ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఉపాధ్యాయులు ఆరోగ్యరాజ్, పీటర్ రాజు, ప్రణీత, జయంతి తదితరులు పాల్గొన్నారు.

అబద్ధాలు చెప్పడం సరికాదు



నిజామాబాద్‌నాగారం: జిల్లా పర్యటనకు వచ్చిన క్రీడల శాఖమంత్రి శ్రీనివాస్‌గౌడ్ జిల్లాలో క్రీడలకు పెద్ద పీట వేస్తున్నామని, మైదానాలు నిర్మించామని అబద్ధాలు చెప్పడం సరికాదని కాంగ్రెస్ మైనార్టీ నాయకులు సయ్యద్‌ఖైసర్ తెలిపారు. కలెక్టరేట్ మైదానంలో శనివారం ఆయన మాట్లాడారు. జిల్లాలో క్రీడాకారులందరూ సీనియర్ క్రీడాకారుల ప్రోత్సహం, కోచింగ్ వల్లే ఉన్నత స్థాయికి ఎదిగారన్నారు. ఇప్పటికైనా మంత్రి క్రీడాభివృద్ధికి కృషి చేయాలని హితవు పలికారు.

పోడు భూములకు పట్టాలివ్వాలి



ఖలీల్‌వాడి: ఆదివాసీలు, గిరిజన పేదలు సాగుచేసుకుంటున్న పోడుభూములకు ప్రభుత్వం పట్టాలివ్వాలని ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్షుడు వేల్పూర్ భూమయ్య డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఎన్ఆర్‌భవన్‌లో శనివారం ఏఐకేఎంఎస్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అటవి భూములను అటవీ సంపదను బడా కార్పొరేట్ కంపెనీలకు బహుళ జాతి కంపెనీలకు కట్టబెడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో ధరణితో రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. నాయకులు సాయన్న, పరువయ్య, బాబురావు, బుచ్చన్న పాల్గొన్నారు.

బీడీ కార్మికులకు కరువు భత్యం ఇవ్వాలి



ఖలీల్‌వాడి: బీడీ కార్మికులందరికీ కరువు భత్యం (వీడీఏ) అమలు చేయాలని ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు వనమాల కృష్ణ అన్నారు. నగరంలోని కోటగల్లీలోని ఎన్ఆర్ భవన్‌లో శనివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. నెలసరి జీతాల ఉద్యోగులైన బీడీ సర్టర్, ఆకు, తంబాకు పంచేవారు, గుమస్తాలకు, అకౌంటెంట్లకు, బట్టీవాల, చెన్నివాల, గంప వాల, వాచ్మెన్‌లకు నెలకు రూ. 282చొప్పున ఏప్రిల్1 నుంచి భత్యం అమలు చేయాలని డిమాండ్ చేశారు. బీడీ వర్కర్స్ యూనియన్ నేతలు నరేందర్, రాజేశ్వర్ ,వెంకన్న, సాయరెడ్డి లు పాల్గొన్నారు.

ప్రభుత్వ హాస్టల్‌లో అధికారులు బస చేయాలి



ఖలీల్‌వాడి: జిల్లాలోని ప్రభుత్వ వసతిగృహాల్లో అధికారులు బస చేయాలని సీపీఐ నాయకులు పేర్కొన్నారు. ఈమేరకు శనివారం వారు కలెక్టరేట్‌లో ఏవీ ప్రశాంత్‌కు వినతిపత్రం అందజేశారు. సీపీఐ జిల్లా కార్యదర్శి సుధాకర్ మాట్లాడుతూ.. జిల్లాలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ హాస్టల్స్‌లో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడానికి అధికారులు పర్యటన చేస్తూ వసతిగృహాల్లో బస చేయాలన్నారు. సీపీఐ జిల్లా నాయకులు ఓమయ్య, హనుమాండ్లు పాల్గొన్నారు.

వారం రోజుల్లో ఆరు సైబర్‌క్రైమ్స్

ఖలీల్‌వాడి: నగరంలోని నాలుగో టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో వారం రోజుల్లో ఆరు సైబర్ క్రైమ్ ఫిర్యాదులు అందినట్లు ఎస్సై సందీప్ శనివారం తెలిపారు. ఈ కేసుల్లో సైబర్ ఫోర్టల్ ద్వారా డబ్బులు ఫ్రీజ్ చేసిన వాటికి కేసులు నమోదు చేసి, ఫిర్యాదుదారులకు డబ్బులు చెల్లించేలా చూస్తామని తెలిపారు. బాధితుల్లో ఉద్యోగులు, చదువుకున్న వారు ఉన్నారన్నారు.

మోపాల్ రహదారికి మరమ్మతులు

- రూ.2.82కోట్ల నిధులు మంజూరు
- తీరనున్న గుంతల సమస్య



రోడ్డు మరమ్మతు పనులు చేపడుతున్న సిబ్బంది

మోపాల్(నిజామాబాద్‌రూరల్): నగర శివారులోని బోర్గాం(పి) నుంచి వడ్డెరకాలనీ గ్రామ పంచాయతీ వరకు గల ఆర్అండ్‌బీపైగల గుంతల రోడ్డు మరమ్మతులకు మోక్షం లభించింది. మొదట రోడ్డుపై ఏర్పడిన గుంతలను పూడ్చేందుకు ప్యాచ్ వర్కులు చేపట్టి.. ఆ తర్వాత రెన్యూవల్ బీటీ పనులు పూర్తి చేయనున్నారు. ఇందుకోసం రూ.2.82 కోట్ల నిధులు మంజూరయ్యాయి. ఈమేరకు నిర్వాహకులు పనులను ప్రారంభించారు.

వాహనదారుల హర్షం..

బోర్గాం నుంచి వడ్డెర కాలనీ వరకు రోడ్డుపై విపరీతమైన గుంతలు ఏర్పడ్డాయి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. నిత్యం ఈ రహదారి మీదుగా వేల సంఖ్యలో వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. దీనిపై పలుమార్లు ఆయా గ్రామాల నాయకులు, ప్రజలు అధికారులతోపాటు ఎమ్మెల్యేకు విన్నవించారు. మండల నాయకులు, ప్రజలు, వాహనదారుల విజ్ఞప్తి మేరకు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ ప్రత్యేక చొరవ తీసుకుని నిధులు మంజూరు చేయించారని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. తాజాగా రెన్యూవల్ బీటీ పనులు ప్రారంభం కావడంపై వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మరమ్మతు పనులు ప్రారంభం కావడంతో వాహనదారుల కష్టాలు తీరనున్నాయి.

వాహనదారులకు ఎంతో మేలు..



రోడ్డు మరమ్మతు పనులు పూర్తయితే వాహనదారులకు ఎంతో ప్రయోజనం చేకూరుతోంది. ప్రమాదాలను కూడా నివారించవచ్చు. రహదారి మరమ్మతుకు నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్‌కు ప్రత్యేక ధన్యవాదాలు. త్వరగా పనులు పూర్తి చేసి రోడ్డును అందుబాటులోకి తీసుకురావాలి.

-జనగాం నరేష్, మోపాల్

అర్బన్‌లో సమస్యలపై పోరాటానికి సిద్ధం



మాట్లాడుతున్న ధన్‌పాల్ సూర్యనారాయణ



మాట్లాడుతున్న యెండల లక్ష్మీనారాయణ

- బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా
- నగరంలో బీజేపీ స్ట్రీట్‌కార్నర్ సమావేశం

సుభాష్‌నగర్: నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటానికి సిద్ధమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యుడు ధన్‌పాల్ సూర్యనారాయణగుప్తా పేర్కొన్నారు. నగరంలోని 47వ డివిజన్‌లో శక్తి కేంద్రాల ప్రజా గోస – బీజేపీ భరోసా కార్నర్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్వరలోనే అర్బన్ నియోజకవర్గ సమస్యలపై ఉద్యమ కార్యచరణ ప్రకటిస్తామన్నారు. నగరంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధుల అవినీతి అక్రమాలు రోజుకొకటి వెలుగులోకి వస్తున్నాయన్నారు. రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కారు వస్తే అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతుందన్నారు. నాయకులు సుక్క మధు, పంచరెడ్డి లింగం, నాగోళ్ల లక్ష్మీనారాయణ, గిరిబాబు, మీసేవ శ్రీనివాస్, దాత్రిక రమేష్, చిదుర శేఖర్, డివిజన్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలపై బహిరంగ చర్చకు సిద్ధం..

మోపాల్(నిజామాబాద్‌రూరల్): రాష్ట్రంలో అమలు చేస్తున్న అన్ని పథకాలు కేంద్ర ప్రభుత్వానివేనని, కాదనే దమ్ము, ధైర్యం బీఆర్ఎస్ నాయకులకు ఉందా..? ఉంటే బహిరంగ చర్చకు సిద్ధమని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు యెండల లక్ష్మీనారాయణ సవాల్ విసిరారు. మండలంలోని న్యాల్‌కల్, సిర్‌పూర్ గ్రామాల్లో శనివారం శక్తి కేంద్రాల ప్రజా గోస – బీజేపీ భరోసా స్ట్రీట్ కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గ్రామాల్లో బైక్ ర్యాలీ నిర్వహించారు. బీజేపీ జెండా ఎగురవేశారు. అనంతరం యెండల మాట్లాడుతూ.. డబుల్ ఇంజన్ సర్కారుకు అవకాశమివ్వాలని ప్రజలను కోరారు. రాష్ట్ర కార్యవర్గసభ్యుడు కులాచారి దినేష్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వస్తే అన్ని పథకాలు కొనసాగిస్తామన్నారు. నాయకులు విద్యాసాగర్, భూమన్న, పద్మారెడ్డి, రవి, గంగాధర్‌యాదవ్, నగేష్ ఉన్నారు.

మోదీ పాలనలో దేశాభివృద్ధి..

జక్రాన్‌పల్లి: ప్రధాని నరేంద్ర మోదీపాలనలో దేశం సుస్థిర అభివృద్ధి సాధిస్తుందని బీజేపీ నిజామాబాద్ రూరల్ ఇన్‌చార్జి కులాచారి దినేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలో శనివారం ప్రజా గోస బీజేపీ భరోసా యాత్రలో భాగంగా శక్తి కేంద్రాల కార్నర్ మీటింగ్ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అధికారంలోకి రాబోయేది బీజేపీయేనని అన్నారు. నాయకులు పుప్పాల శివరాజ్, ఎంపీపీ గద్దె భూమన్న, సర్పంచ్ కిషన్‌నాయక్, శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్, దత్తాద్రిగౌడ్, పోశన్న పాల్గొన్నారు.

అభివృద్ధిలో తెలంగాణ నెంబర్‌వన్



సిరికొండలో పల్లె దవాఖానాను ప్రారంభిస్తున్న ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్

సిరికొండ: దేశంలోనే తెలంగాణ అభివృద్ధిలో నెంబర్ వన్‌గా ఉందని ఆర్టీసీ చైర్మన్, రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ పేర్కొన్నారు. మండలంలోని చీమన్‌పల్లిలో శనివారం వేంకటేశ్వర ఆలయ నిర్మాణ పనులకు, బీటీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం సిరికొండలో పల్లె దవాఖానాను ప్రారంభించారు. కుల సంఘాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఎన్డీఏ పాలనలో అభివృద్ధిలో దేశం ఎంతో వెనుకబడిందన్నారు. బీజేపీ ప్రజాప్రతినిధులు మాటలు చెప్పడమే తప్ప.. అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు లేవన్నారు. జెడ్పీటీసీలు బాజిరెడ్డి జగన్, మాన్‌సింగ్, డీఎంహెచ్‌వో సుదర్శనం, సర్పంచులు రాజారెడ్డి, రమేష్, శివరెడ్డి పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫిల్లర్ ఏర్పాటు



సాక్షి ఎఫెక్ట్..

నిజామాబాద్‌నాగారం: ప్రమాదకరంగా పల్లె ట్రాన్స్‌ఫార్మర్లు అనే శీర్షికన ఈనెల 15న సాక్షిలో ప్రచురితమైన కథనానికి విద్యుత్ అధికారులు స్పందించారు. జిల్లాలోని ఆలూర్ మండల పరిధిలో నూతన తహసీల్దార్ కార్యాలయం పక్కన ప్రమాదకరంగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌ను సిమెంట్ ఫిల్లర్ ఏర్పాటు చేసి ఏర్పాటు చేశారు. అలాగే జిల్లాలోని పల్లెల్లో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌లకు సిమెంట్ ఫిల్లర్‌లు ఏర్పాటు చేయాలని ఎస్ఈ రవీందర్ ఆదేశించారు.

పీఆర్సీ కమిటీని నియమించాలి



మాట్లాడుతున్న తెలంగాణ ఆల్ పెన్షనర్స్-రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సభ్యులు

నిజామాబాద్‌నాగారం: రాష్ట్ర ప్రభుత్వ వేతన సవరణ కాల పరిమితి ముగిసినందున వెంటనే పీఆర్సీ కమిటీని నియమించాలని తెలంగాణ ఆల్ పెన్షనర్స్-రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మచ్చా రంగయ్య డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లోని సంఘం కార్యాలయంలో శనివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పెన్షనర్లపై నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ సెంటర్లను వరంగల్, నిజామాబాద్‌లో ఏర్పాటు చేయడానికి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షుడు పాలకుర్తి కృష్ణమూర్తి, సీతారాం, అరుణ, రామ్మోహన్‌రావు, వైకుంఠం, సుజవతి పాల్గొన్నారు.

పన్నులు వందశాతం వసూలు చేయాలి



నిజామాబాద్‌నాగారం: మున్సిపల్ కమిషనర్, మేయర్ ఆదేశాల మేరకు మున్సిపల్‌కు సంబంధించి అన్ని రకాల పన్నులు వంద శాతం వసూలు చేయాలని ఆర్ఐ నరేందర్ సిబ్బందికి సూచించారు. నగరంలోని మున్సిపాలిటీలో శనివారం రాత్రి ఎస్‌వోస్, ఆర్ఐ, ఎస్ఐ తదితరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. వంద శాతం ఇంటి పన్ను, వాటర్ బిల్లు, ట్రేడ్‌లైసెన్స్ ఫీజు, యాడ్స్‌కు సంబంధించిన పన్నులు వసూలు చేయాలన్నారు. నిర్దేశించిన లక్ష్యాలను సిబ్బంది బాధ్యతయుతంగా నిర్వర్తించాలన్నారు. సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

సేవా కార్యక్రమాలకు నిధి ఏర్పాటు అభినందనీయం



చెక్కును అందజేస్తున్న సంస్థ ప్రతినిధులు

నిజామాబాద్‌నాగారం: స్వచ్ఛంద సేవా కార్యక్రమాలకు నిధి ఏర్పాటు చేయడం అభినందనీయమని రవాణాశాఖ అధికారి వెంకటరమణ పేర్కొన్నారు. నగరంలోని నాందేవ్‌వాడలో గల ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థలో శనివారం నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, మాట్లాడారు. యూవి కేన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సృజన్, ఇందూరు యువత స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వహించే సేవా కార్యక్రమాలనిధికి రూ. 55,555 అందించటం అభినందనీయమన్నారు. యూవి కేన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు సృజన్, ఇందూరు యువత స్వచ్ఛంద సేవాసంస్థ అధ్యక్షుడు మద్దుకూరి సాయిబాబు, సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

పీఆర్సీ ప్రకటించకుంటే ఉద్యమిస్తాం



విద్యుత్ కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉద్యోగులు

నిజామాబాద్‌నాగారం: విద్యుత్ ఉద్యోగులకు తక్షణమే పీఆర్సీ ప్రకటించకుంటే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని నిజామాబాద్ విద్యుత్‌శాఖ జేఏసీ ప్రతినిధులు రఘునందన్, బాలేష్‌కుమార్, పుదరి గంగాధర్ తెలిపారు. ఈమేరకు శనివారం వారు నగరంలోని విద్యుత్ కార్యాలయం ఎదుట నల్లబ్యాడ్జిలు ధరించి నిరసన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా విద్యుత్ ఉద్యోగులకు ఈపీఎఫ్ నుంచి జీపీఎఫ్ పెన్షన్ సదుపాయం కల్పించాలన్నారు. నాయకులు గంగారం నాయక్, సురేష్‌కుమార్, రాజేందర్‌రెడ్డి, సునీత, ఉమారాణి, రాజేందర్, ఉద్యోగులు పాల్గొన్నారు.

విద్యార్థులు విజ్ఞానాన్ని సంపాదించాలి



ఖలీల్‌వాడి: విద్యార్థులు అన్ని రకాల విజ్ఞానాలు పెంపొందించుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ రాజ్‌కుమార్ సుబేదార్ అన్నారు. నగరంలోని విక్టర్ జూనియర్ కళాశాలలో శనివారం నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థి దశలో విద్యతో పాటు న్యాయశాస్త్ర విషయాలు తెలుసుకోవడం చాలా ముఖ్యమన్నారు. డిఫెన్స్ కౌన్సిల్స్ ఉదయకృష్ణ, శుభం, ప్రమోద్, కళాశాల యాజమాన్యం మధుసూదన్ జోషి, విద్యార్థులు పాల్గొన్నారు .

సంక్షిప్తం

కవి రాంబత్రి గంగాధర్‌కు సంతాపం

నిజామాబాద్‌సిటీ: రాంబత్రి గంగాధర్ ట్రస్టు వ్యవస్థాపకులు రాంబత్రి గంగాధర్ శనివారం మృతి చెందారు. దీంతో తెలుగు వెలుగు సమాఖ్య ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ సంతాపం తెలిపారు. ట్రస్టు ద్వారా ఎన్నో కార్యక్రమాలు నిర్వహించారని, 40 ఏళ్లుగా సాంస్కృతిక రంగానికి మరిచిపోలేని సేవ చేశారని, అటువంటి కవి, సామాజిక సేవకుడు ఆకస్మికంగా మరణించడం తీరని లోటన్నారు.

మానసిక వైద్యుడు విశాల్‌కు సన్మానం



నిజామాబాద్ సిటీ: దేశ వ్యాప్తంగా జరిగిన ఇండియన సైకియాట్రిక్ సొసైటీ ఎన్నికలలో డైరెక్ట్ కౌన్సిల్ మెంబర్‌గా డాక్టర్ విశాల్ ఎన్నికయ్యారు. ఈసందర్భంగా ఆయనను శనివారం ఐఎంఏ అధ్యక్షుడు నీలి రాంచందర్ ఘనంగా సన్మానించారు. ఐఎంఏ కార్యదర్శి జలగం తిరుపతిరావు, సీనియర్ వైద్యులు జీవన్‌రావు, డీఎల్ఎన్ స్వామి, సుమన్ కుమార్, భాస్కర్‌రెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

సీసీరోడ్డు పనులు ప్రారంభం



నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ రూరల్ మండలం చక్రధర్‌తండాలో సీసీరోడ్డు పనులను శనివారం వైస్ ఎంపీపీ అన్నం సాయిలు ప్రారంభించారు. సర్పంచ్ హరినాయక్, నాయకులు బానోత్ ప్రేమ్‌నాయక్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం, స్పీకర్ చిత్రపటాలకు క్షీరాభిషేకం

రుద్రూర్: కోటగిరిలో సీఎం కేసీఆర్, స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి చిత్రపటాలకు శనివారం బీఆర్ఎస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. కోటగిరి ఆస్పత్రికి నిధులు మంజూరు చేయడంతో వారికి కృతజ్ఞతలు తెలిపారు.

ఆవుకు ప్రథమ చికిత్స



నిజామాబాద్ నాగారం: నగరంలో శుక్రవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదంలో ఓ ఆవుకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 16వ డివిజన్‌కార్పొరేటర్ భర్త శ్రీధర్‌కు సమాచారం ఇవ్వడంతో ఆయన వెటర్నరీ వైద్యుడు శ్రీనివాస్‌ను పిలిపించి ప్రాథమిక చికిత్స చేయించారు. కాలనీవాసులు జాలిగం నరేశ్, భాస్కర్, అనిల్, వినయ్, వెటర్నరీ సిబ్బంది ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

నవీపేట: మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఓ బాధిత కుటుంబానికి శనివారం సీఎంఆర్ఎఫ్ చెక్కును సర్పంచ్ బత్తూర్ సాయిలు అందజేశారు. బీఆర్ఎస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

జీవాలకు నట్టల మందు పంపిణీ



ధర్పల్లిలో గొర్రెలకు నట్టల నివారణ మందులు వేస్తున్న ఎంపీపీ నల్లసారిక

ధర్పల్లి: మండల కేంద్రంలో శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో జీవాలకు ఎంపీపీ సారిక హనుమంత్ రెడ్డి నట్టల నివారణ మందులను వేశారు. మండల పశు వైద్యాధికారి గంగాప్రసాద్, సొసైటీ చైర్మన్ చిన్నారెడ్డి, ఎంపీటీసీ సభావత్ శ్రీనివాస్ నాయకులు హనుమంత్ రెడ్డి, సుభాష్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని అర్గుల్, బ్రాహ్మణ్‌పల్లి, తొర్లికొండ గ్రామాల్లో శనివారం పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో గొర్రెలు, మేకలకు నట్టల నివారణ టీకాల మందు పంపిణీ చేశారు. సర్పంచ్‌లు గోర్త పద్మ రాజేందర్, లత దేవరాజ్, సురేష్ ఉన్నారు.

సమాచారం..

సాయి ఆలయంలో టెండర్లకు ఆహ్వానం

నిజామాబాద్ సిటీ: మాధవనగర్ దత్త సాయిబాబా ఆలయంలో శ్రీరామ నవమి సందర్భంగా రంగులు వేయుటకు, విద్యుత్ దీపాలంకరణ, పూల అలంకరణ, టెంట్ సామగ్రి, క్యూలైన్లు వేయటం, అన్నదానం వంట చేయుటకు కొటేషన్లు టెండర్లకు ఆహ్వానిస్తున్నట్లు దేవాదాయ శాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు.

మార్చి 1న ఉదయం 10గంటలకు కొటేషన్లు స్వీకరించటం జరుగుతుందని, మధ్య హ్నం 12గంటలకు కొటేషన్లు తీయబడుతుందన్నారు. ఆలయంలో కొబ్బరి చిప్పలు ఒక సంవత్సరం పోగుచేసుకొనుటకు మార్చి 1న ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహిస్తామన్నారు.

ఆధ్యాత్మికం

నేటి నుంచి శ్రీవారి బ్రహ్మోత్సవాలు

నిజామాబాద్ సిటీ: నగరంలోని గంగాస్థాన్ 2లో గల శ్రీ ఉత్తర తిరుపతి క్షేత్రంలో నేటి నుంచి మార్చి 3వరకు శ్రీ వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నేడు సాయంత్రం విశ్వక్సేన పూజతో పాలు పలు కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	56,950	వెండి (కిలో)	68,500
22 క్యారెట్స్	52,493		

- నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	20	క్యాప్సికం	35	50
బెండకాయ	40	60	గాజరుగడ్డ	20	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	20	40
దొండకాయ	20	30	దోసకాయ	15	30
బీర్నీసుకాయ	35	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	40	60	గోబిగడ్డ	10	20
వంకాయ	10	20	గోబిపువ్వు	15	30
పాలకూర	10	20	బీట్‌రూట్	15	30
మెంతికూర	20	40	గోరు చిక్కుడు	50	70
కొత్తిమీర	10	20	చిక్కుడుకాయ	30	50
పుదీనా	30	50			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

- స్క్రీన్–1– సార్– 1.30,7.30; వినరో భాగ్యము విష్ణుకథ –4.30
- స్క్రీన్–2– వినరో భాగ్యము విష్ణుకథ–1.40, 7.40,10.30
- స్క్రీన్–3– కొనసీమ –1.40,7.40; యాంటి–మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) –10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్–1– సెల్ఫీ–(హిందీ)–10.40,4.40,10.40; యాంటి–మేన్ అండ్ ది వాస్(ఇంగ్లీష్) –1.50, 7.50,10.30
- స్క్రీన్–2 – సెల్ఫీ –(హిందీ)–12.00; సార్ – 3.15, 10.00; పఠాన్–హిందీ–6.30
- స్క్రీన్–3– సెల్ఫీ–హిందీ–1.10,7.20; కొనసీమ–4.20,10.30
- స్క్రీన్–4– వినరో భాగ్యము విష్ణు కథ –12.40, 4.00, 7.00; పఠాన్ –హిందీ–10.20

దేవి	సార్
నటరాజ్	యాంట్–మేన్ అండ్ ది వాస్ప్
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	కింగ్
విజయ్	వినరో భాగ్యము విష్ణు కథ